క్లుప్తంగా

బహిరంగ సభకు తరలిరండి


నాయకులతో సమావేశమైన భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: ఈ నెల 27న వరంగల్‌లో మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కోరారు. ఆదివారం ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్‌ఎస్ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, మాజీ వైస్ చైర్మన్ పరశురాం, మాజీ జెడ్పీటీసీ రవీందర్ నాయక్, పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడునగేష్, మాజీ కౌన్సిలర్లు ,తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ


కరపత్రం ఆవిష్కరిస్తున్న సభ్యులు

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణ పరిధిలోని కళట్టి వెంచర్‌లో బసవ జయంతిని పురస్కరించుకొని ఈనెల 30న నూతన బసవేశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం బసవ సేవాసదన్‌లో సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరిచారు. కళట్టి రమేష్ కుటుంబసభ్యులు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనియమన్నారు. కార్యక్రమంలో వీరశైవ సమాజం, ఎడ్లబాజర్, చౌకి మఠం సభ్యులు చీలమల్లన్న, విశ్వనాథం, శ్రీశైలం, గందిగరాజు, వినోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు


జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

జహీరాబాద్: పట్టణంలోని ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ జెండా ఆవిష్కరించి నాయకులు మాట్లాడారు. తమ యూనియన్ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. దీంతో ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం డీఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లుల వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. యూనియన్ నాయకులు ప్రశాంత్‌కుమార్, సువర్ణ, శ్యామ్, విఠల్, జగన్మోహన్, యాద య్య, విజయ్‌కుమార్, వెంకటేశం, నాగమణి, జనార్దన్, సౌభాగ్య, సుమలత, రమాదేవి, క్రాంతి కుమార్, అవినాష్, అతిక్‌అహ్మద్ పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో..

నారాయణఖేడ్: యూటీఎఫ్ 12వ ఆవిర్భావ వేడుకలు నారాయణఖేడ్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న సంఘం భవనం వద్ద సంఘం జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్, సీనియర్ కార్యదర్శి బి.ఏశప్పలు మాట్లాడుతూ .. సంఘం ద్వారా హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి పోరాటాలు చేస్తున్నామన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక


పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు ఆదివారం ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి చూసి పార్టీలో చేరుతున్నారని చెప్పారు. భవిష్యత్ బీఆర్‌ఎస్‌దేనన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, జహీరాబాద్ అధ్యక్షుడు తట్టునారాయణ పాల్గొన్నారు.

భక్తులకు అంబలి పంపిణీ

నారాయణఖేడ్: మండలం పరిధి కొండాపూర్‌లో ఆదివారం హనుమాన్ జయంతి ఉత్సవాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎండతీవ్రంగా ఉండటంతో భక్తులకు ఉపశమనం కోసం జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మశ్చందర్ సూచన మేరకు ఫౌండేషన్ ప్రతినిధులు అంబలి పంపిణీ చేశారు.

నీటి సరఫరా బంద్

తాగునీటి కోసం అల్లాడుతున్న జనం

- వేతనాల కోసం లైన్‌మెన్ల సమ్మెబాట
- 190 గ్రామాలకు నిలిచిన నీటి సరఫరా


జహీరాబాద్‌లోని మిషన్ భగీరథ ట్యాంకు

జహీరాబాద్: ఏడాదిగా మిషన్ భగీరథ పథకంలో లైన్‌మెన్లుగా పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించకపోవడంతో సమ్మెకు దిగారు. మూడు రోజులుగా మునిపల్లి ప్రధాన పైపులైన్, న్యాల్‌కల్ మండలంలోని రాఘవాపూర్ పైప్‌లైన్ కింద పనిచేస్తున్న 70 మంది లైన్‌మెన్లు సమ్మెబాట పట్టారు. దీంతో నియోజకవర్గంలోని జహీరాబాద్, కోహీర్, ఝరాసంగం, న్యాల్‌కల్, మొగుడంపల్లి, అందోల్ మండలంలోని మునిపల్లి మండలాలకు మిషన్ భగీరథ పథకం మంచినీటి సరఫరా నిలిచిపోయింది. లైన్‌మెన్లకు రూ.9,500, సూపర్‌వైజర్లకు రూ.12వేల చొప్పున వేతనాలు ఇస్తున్నారు. లైన్‌మెన్లకు గత 14 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని కార్మికులు పేర్కొంటున్నారు. సూపర్‌వైజర్లకు గత నాలుగు నెలల నుంచి వేతన బకాయిలు ఉన్నట్లు తెలిపారు. వేతనాల చెల్లింపుల విషయంలో జాప్యం జరుగుతున్నా సంబంధిత కాంట్రాక్టర్, మిషన్ భగీరథ అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

190 గ్రామాలకు సరఫరా బంద్

మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో 190 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మునిపల్లి నుంచి వచ్చే పైప్‌లైన్, న్యాల్‌కల్ మండలంలోని రాఘవాపూర్ నుంచి వచ్చే పైప్‌లైన్ల కింద ఆయా మండలాలు ఉన్నాయి. జహీరాబాద్, మునిపల్లి, కోహీర్, ఝరాసంగం, న్యాల్‌కల్ మండలాలతో పాటు జహీరాబాద్ మున్సిపాలిటీ కలిపి 25 ఎంఎల్‌డీ నీటి సరఫరా నిలిచిపోయింది. రాఘవాపూర్ పథకం కింద 6ఎంఎల్‌డీల నీటి సరఫరా నిలిచిపోయింది.

చర్చలు కొలిక్కి రాకపోతే ..

ప్రస్తుతం సమ్మెలో ఉన్న మిషన్ భగీరథ సిబ్బందితో అధికారులు చర్చలు జరుపుతున్నారు. సమ్మెను విరమింపజేసేందుకు అధికారులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. చర్చలు సఫలం కాకుంటే లైన్‌మెన్ల సమ్మె మిగతా నియోజకవర్గాలు సంగారెడ్డి, పటాన్‌చెరు, అందోల్‌కు విస్తరించే అవకాశం ఉంది. జిల్లా వ్యాప్తంగా 150 మంది వరకు లైన్‌మెన్లు మిషన్ భగీరథ పథకంలో విధులు నిర్వహిస్తున్నారు.

చేతిలో చిల్లిగవ్వ లేక ఇబ్బందులు

ఏడాది కాలంగా వేతనాలు చెల్లించక పోవడంతో చేతిలో చిల్లిగవ్వ కూడ లేదు. పిల్లల స్కూల్ ఫీజులను చెల్లించలేని పరిస్థితి ఉంది. విధులు నిర్వహించేందుకు మోటారుసైకిల్‌లో పెట్రోల్ కూడా పోసుకోలేక ఇబ్బంది పడుతున్నాం.. ఇంట్లో సరుకులు లేక అవస్థలు పడుతున్నాం. విధిలేకనే సమ్మెకు దిగాల్సి వచ్చింది.

– శ్రీనివాస్, లైన్‌మెన్ దిడిగి

నీటిని కొనాల్సి వస్తోంది



నీటిసరఫరా నిలిచి పోవడంతో నీటిని కొనుగోలు చేసుకోవాల్సి వస్తోంది. పట్టణంలోని స్లం ఏరియాల్లో ఇళ్లలో బోర్లు లేవు. నీటి సరఫరాపైనే ఆధారపడ్డాం. మిషన్ భగీరథ నీరు రాక పోవడంతో ఆటోల్లో వచ్చే నీటిని రూ.400లకు కొంటున్నాం. అధికారులు సమస్యను పరిష్కరించేలా చూడాలి.

– నస్రుల్లాఖాన్, జహీరాబాద్

చర్చలు జరుపుతున్నాం

సిబ్బంది సమ్మెను విరమింపజేసేందుకు ఉన్నతాధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. సిబ్బందితో చర్చలు జరుపుతున్నారు. సమ్మె పరిష్కారం అయితే సోమవారం నుంచి నీటిసరఫరా జరిగే అవకాశం ఉంది.

– నాగేంద్రబాబు, మిషన్‌భగీరథ డీఈ

శివలింగంపై సూర్య కిరణాలు


నారాయణఖేడ్ శివలింగంపై పడిన సూర్యకిరణాలు

నారాయణఖేడ్: పట్టణంలోని విశిష్ట చరిత్ర గల ప్రాచీన కాశినాథ్ దేవాలయంలో ఉత్తరాయణ కాలంలో ఆలయంలోని కాశీ విశ్వనాథుని శివలింగానికి సూర్య కిరణాలు తాకుతాయని ప్రచారం ఉంది. ఆలయ అర్చకులు గురురాజ శర్మ తన ప్రవచనాల్లోనూ ఈ విషయాన్ని ప్రస్తవిస్తుంటారు. ఆదివారం ఉదయం సూర్య కిరణాలు శివలిగంపై పడి స్వామివారి పాదాలను తాకా యి. కొన్ని నిముషాల పాటు శివలింగంపై సూర్యకిరణాలు ఉన్నాయి. విషయం తెలుసుకున్న భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి వీక్షించి భక్తిపారవశ్యంలో మునిగారు. ఇన్నాళ్లకు స్వామివారి అనుగ్రహంతో దర్శనభాగ్యం కల్గిందని సంతోషం వ్యక్తం చేశారు.

ఉచిత ఆర్థోపెటిక్ వైద్య శిబిరం


రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

సదాశివపేట(సంగారెడ్డి): జగజ్యోతి మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉచిత ఆర్థోపెటిక్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వీరశైవ సమాజం చౌకిమఠం అధ్యక్షుడు మల్లన్న, ప్రధాన కార్యదర్శి విశ్వనాథం పేర్కొన్నారు. ఆదివారం బసవ సేవాసదన్ ఫంక్షన్ హాలులో యశోద ఆస్పత్రి సహకారంతో శిబిరం నిర్వహించారు. కీళ్లనొప్పులు, వివిధ రకాల నొప్పులతో బాధపడుతున్న చాలా మంది ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకున్నారు. యశోద ఆస్పత్రి ఆర్థోపెటిక్ డాక్టర్ హరీశ్, సిబ్బందిని సమాజం ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు శ్రీశైలం, కోశాధికారి వీరేశం, ఉపాధ్యక్షుడు బస్వరాజ్, శంకర్, సుధాకర్, నాగరాజు, సంగమేశ్వర్, చందుస్వామి, మహేశ్, రాజు సమాజం సభ్యులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీతో మేలు


సన్నబియ్యం భోజనం తింటున్న నాయకులు

జహీరాబాద్ టౌన్: పేదల కడుపు నింపడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉజ్వల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని గడి ప్రాంతంలోని మంగలి అంతరాం, వడ్ల జగన్ ఇంట్లో ఆదివారం సన్నబియ్యంతో వండిన అన్నం తిన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొడ్డు బియ్యం ప్రజలు తినే వారు కాదని, దీంతో దళారులు, రైస్ మిల్లర్లు లబ్ధి పొందేవారన్నారు. గొప్పవాళ్లు తినే సన్న బియ్యం పేదలు తినాలని ప్రభుత్వం పంపిణీ చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


సైక్లింగ్‌లో పాల్గొన్న కాలనీవాసులు

సైక్లింగ్‌తో ఆరోగ్యం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): నిత్యం గంట సమయం సైక్లింగ్ చేస్తే ఆరోగ్యంగా ఉంటామని మైహోం అంకురా గేటెడ్ కమ్యూనిటీ కాలనీ అధ్యక్షుడు దినేశ్ పేర్కొన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని మైహోమ్ అంకురా గేటెడ్ కమ్యూనిటీ కాలనీలో ఆదివారం సైక్లింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ చిన్నారులు, మహిళలు, సీనియర్ సిటిజన్‌లు పాల్గొని ఎంజాయ్ చేశారు.

బీరప్ప ఆశీస్సులు ఉండాలి

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

వట్‌పల్లి(అందోల్): బీరప్పస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఖాదిరాబాద్‌లో జరుగుతున్న బీరప్ప స్వామి ఉత్సవాలలో ఆయన పాల్గొని ఆలయం ప్రత్యేక పూజలు చేశారు. కురుమ సంఘం నాయకులు ఆయనను శాలువాతో సత్కరించారు.

ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు



పటాన్‌చెరు: ఐక్యత పోరాటాలతోనే హక్కులు సాధించుకోవచ్చని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు శాండ్విక్ యూనియన్ అధ్యక్షుడు చుక్కా రాములు పేర్కొన్నారు. ఆదివారం పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ స్థాపించి 40 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆదివారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శాండ్విక్ యూనియన్ మాజీ అధ్యక్షుడు సుధాభాస్కర్, యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కృపేందర్, చుక్క రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా చుక్కా రాములు మాట్లాడుతూ.. కార్మిక సంక్షేమంలో రాజీలేకుండా ఒకే నాయకత్వంలో 40 ఏళ్లు పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్మికవర్గం ఐక్యంగా నిలవాలని, రాజకీయ చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్, సీఐటీయూ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

హత్నూర(సంగారెడ్డి): హత్నూరలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం 2009 -2011 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ గురువులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు. ఆప్యాయంగా ఒకరికొకరు పలకరించుకొని ప్రస్తుతం ఏం చేస్తున్నారన్న విషయాలను తెలుసుకొని సహబంతి భోజనం చేశారు.

ఉపాధ్యాయులకు సన్మానం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

కంగ్టి(నారాయణఖేడ్): పాఠశాల స్థాయిలో ఒకే గదిలో విద్యాబుద్ధులు నేర్చిన విద్యార్థులు ఇరవై ఏళ్ల తర్వాత కుటుంబ సమేతంగా ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. మండల కేంద్రం కంగ్టిలో 2004–05 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఒక చోట చేరి అప్పటి ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు పరస్పరం వేదికపై వివరించడంతో స్నేహం మరింత బలపడిందని ఆనందం వ్యక్తం చేశారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఘనంగా అక్క మహాదేవి జయంతి**

జహీరాబాద్ టౌన్: మల్లికార్జున స్వామివారి పరమ భక్తురాలు అక్క మహాదేవి జయంతి వేడుకలను జహీరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. రాజభోగాలు వదిలేసి అడవిబాట పట్టిన మహాభక్తురాలు అక్కమహాదేవి జయంతిని లింగాయత్ సమాజ్, అక్కనబళగ ఆధ్వర్యంలో పట్టణంలోని అనుభవ మండపంలో సంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూజలు చేసి నామకరణ చేశారు. అనంతరం పట్టణంలో శోభయాత్ర నిర్వహించారు. రాష్ట్రీయ బసదళ్. మండలంలోని సత్వార్ గ్రామంలో కూడా అక్కమహాదేవి జయంతిని ఘనంగా నిర్వహించారు.

◆ **భక్తిశ్రద్ధలతో సిద్దేశ్వర జాతర**

ఝరాసంగం(జహీరాబాద్): సిద్ధేశ్వర స్వామి జాతర మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం మండలంలోని పొట్టిపల్లి గ్రామ శివారులోని ఆలయానికి భక్తులు తరలివచ్చారు. గ్రామం నుంచి ఆలయం వరకు పల్లకీ సేవా నిర్వహించారు. పురంత స్వాముల నృత్యాలు, దండకాలు, శివనామస్మరణ, డప్పుచప్పుళ్ల మధ్య ఆలయానికి చేరుకొని అగ్నిగుండం ప్రవేశం నిర్వహించారు.

◆ **చాముండేశ్వరీ సన్నిధిలో భక్తులు**

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరీ అమ్మవారిని ఆదివారం భక్తులు దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ.. కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. భక్తులు అమ్మవారికి ప్రదక్షిణలు, ఒడిబియ్యంతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు.

◆ **ఘనంగా మట్టల ఆదివారం**

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలంలో కొన్యాల, చీకుమద్దూర్, కాసాల, దౌల్తాబాద్, ముచ్చర్ల, రెడ్డిపాలెం, హత్నూర, తదితర గ్రామాలలో ఘనంగా మట్టల ఆదివారం నిర్వహించారు. క్రైస్తవులు నిష్టతో ఉపవాస దినాలు పాటిస్తూ ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి ఈత మట్టలు చేత పట్టుకుని ఆలయాల వద్దకు వచ్చి గ్రామాల్లో ప్రధాన విధుల గుండా సంగీత వాయిద్యాలతో తిరుగుతూ సందడి చేశారు.

◆ **శివశంభో ఆడియో ఆవిష్కరణ**

ఝరాసంగం(జహీరాబాద్): జిల్లాలో ఆధ్యాత్మిక క్షేత్రం బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో శివశంభో సినిమాకు సంబంధించిన ఆడియోను ఆవిష్కరించారు. ఆదివారం ఆశ్రమంలో ప్రత్యేక పూజలు చేసి, ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహరాజ్, మహామండలేశ్వర్ డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందినిగిరి మాత, చిత్ర రచయిత దొరవేటి, డైరెక్టర్ నర్సింగ్ రావు, సినిమా టెక్నికల్ హెడ్ భాస్కర్ చారి పాల్గొన్నారు.

◆ **నవ్యదిగ్రాండ్ కాలనీ అధ్యక్షుడిగా రవీందర్**

పటాన్‌చెరు టౌన్: డివిజన్ పరిధిలోని నవ్య ది గ్రాండ్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వెంకట రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కాలనీలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా నవీన్, ప్రధాన కార్యదర్శి గా గోపాల్, సహాయ కార్యదర్శిగా ఆశ, కోశాధికారిగా అన్సారీ, సహాయ కోశాధికారిగా వెంకటేశ్, మహిళా కార్యవర్గ సభ్యురాలిగా సౌమ్య, క్రీడల నిర్వహణ సభ్యులుగా రిషి నందన్, మహిళ విభాగం సభ్యురాలిగా స్వరూపలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

◆ **ప్రజలకు అందుబాటులో ఉంటా..**

జహీరాబాద్: పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని కాంగ్రెస్ నాయకుడు, పార్లమెంట్ కార్యాలయ ఇన్‌చార్జి శుక్లవర్ధన్‌రెడ్డి అన్నారు. ఎంపీ సురేష్ శెట్కార్ తనపై నమ్మకం ఉంచి ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

◆ **మహాసభను జయప్రదం చేయండి**

పటాన్‌చెరు టౌన్: ఎస్‌ఎఫ్‌ఐ ఐదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. ఈ నెల 25, 26, 27 వరకు ఖమ్మంలో మూడు రోజుల పాటు భారతీయ విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) రాష్ట్ర మహాసభలు జరగనున్నట్లు చెప్పారు.

◆ **చెట్ల పొదల తొలగింపు**

పుల్‌కల్(అందోల్): మూల మలుపుల వద్ద పెరిగిన చెట్ల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని పొదలను పోలీసులు తొలగిస్తున్నారు. ఆదివారం పుల్‌కల్ ఎస్‌ఐ క్రాంతికుమార్ సింగూరు–సంగారెడ్డి ప్రధాన రహదారిపై ముదిమాణిక్యం తండా తూము చెరువు మూల ములుపు వద్ద ఏపుగా పెరిగిన చెట్లను జేసీబీ సహాయంతో తొలగించారు. ఇటీవల ఈ మలుపు వద్ద జరిగిన ప్రమాదంలో మిన్‌పూర్ తండాకు చెందిన గిరిజన యువకుడు బైక్‌పై నుంచి పడి మృతి చెందాడు.

చలివేంద్రం ఏర్పాటు



జహీరాబాద్ టౌన్: ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజల దాహార్తి తీర్చేందుకు పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. హరేకృష్ణ నగర సంకీర్తన బృందం వారు భవాని మందిరం రోడ్డులో రతన్ మెడికల్ హాల్ ముందు ఆదివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నిత్యం రద్దీగా ఉండే భవాని మందిరం రోడ్డులో చలివేంద్రం ఏర్పాటు చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT Gudivada
E.P. No. 2/2024; O.S.No.282/2005

Between

I.Yallambhotla Kameswara Rao and 3 others ... D.H.Rs.

And.

1. Yallambhotla Venkata Suvarchala (died)
2. Konduri Krishnaveni
3. Susarla Vijaya Lalitha
4. Chennavajjula Srilakshmi
5. Dhulipala Kalyani
6. Yanamandra Anuradha
7. Vyakaranam Durga Bhavani.

J.D.R.s

The above mentioned J.D.Rs. Nos 4 to 6 are directed to appear in person before the above mentioned Court on 24-4-2025 at about 10:30 a.m. otherwise case will be decided in their absence.

(By order of Court)

Gudivada 14-4-2025 K. SRIKRISHNA Advocate of D.H.R.s

యువతకు స్ఫూర్తి అంబేడ్కర్

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పటాన్‌చెరు: బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆలోచనలు, ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని రామేశ్వరంబండలో మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఆదివారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అంకితం చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ అంబేడ్కర్ అని తెలిపారు. కార్మికులకు కనీస వేతనాలు, సమాన హక్కులు, పరిపాలన వికేంద్రీకరణ, చిన్న రాష్ట్రాలు, పరిపాలనలో మహిళలకు 50% రిజర్వేషన్లు, తదితర మహోన్నత నిర్ణయాలు రాజ్యాంగం ద్వారానే తీసుకోవడం జరిగిందన్నారు. ఆయన స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలన్న లక్ష్యంతో.. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు.. రూ.20 లక్షల సొంత నిధులతో అంబేడ్కర్ భవనం నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ధరణి, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, నగేష్, శంకర్, సురేష్, ఇబ్రహీం పాల్గొన్నారు.

‘టమాటా’లో తెగుళ్ల నివారణపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న ఉద్యాన విద్యార్థినులు

జహీరాబాద్: టమాటా పంటలో పురుగులు, తెగుళ్ల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రతలపై కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థినులు రైతులకు అవగాహన కల్పించారు. ఆదివారం మండలంలోని రంజోల్ గ్రామంలోని టమాటా పంటలను ఉద్యాన పని అనుభవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు సందర్శించారు. టమాటా పంటలో తెల్లదోమ, పచ్చదోమ ఉధృతిని తక్కువ ఖర్చుతో రైతులే నీలిరంగు, పసుపు రంగు జిగురు అట్టలకు ఆముదం నూనె లేదా ఏదైనా జిగుర పదార్థం పూసి పొలంలో 6 నుంచి 8 అట్టలను అమర్చడం ద్వారా దోమలను నివారించవచ్చని తెలిపారు. అంతేకాకుండా వాటి వల్ల వ్యాప్తిచెందే కొన్ని రకాల వైరస్ తెగుళ్ల నుంచి పంటను కాపాడుకోవచ్చని రైతులకు సూచించారు. జిగురు అట్టలు బయట కొనుగోలు చేస్తే రూ.30 నుంచి రూ.40లకు లభిస్తుండగా, స్వంతంగా రైతులే తయారు చేసుకుంటే రూ.10 నుంచి రూ.15లకే ఖర్చువుతుందని వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రదీప్‌కుమార్, విద్యార్థినులు మానస, వర్ష, పావని, దుర్గ, సంస్కృతి, రైతులు జనార్దన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

భూలక్ష్మిదేవికి బోనాలు


బోనాలతో తరలి వస్తున్న మహిళలు

మండలంలోని ముంగి గ్రామంలో భూలక్ష్మీదేవికి ఘనంగా బోనాలు నిర్వహించారు. గ్రామం నుంచి మహిళలు బోనాలతో బయలుదేరి సమీపంలోని ఆదిలక్ష్మి ఆశ్రమానికి చేరుకొని అమ్మవారికి బోనం సమర్పించారు. ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహరాజ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

– న్యాల్‌కల్(జహీరాబాద్)

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
కె. చంద్రారెడ్డి -9912220353
కె. సంగారెడ్డి -9010294400